# మాండలీకాలు - అనుభూతులు

నేను పెరిగిందంతా హైదరాబాదులో కావటం మూలాన రకరకాల భాషలు, మాండలికాలు వినే ,నేర్చుకునే అవకాశం కలిగింది. అలా విన్న నేర్చుకున్న మాండలికాల అనుభూతులని ఇక్కడ వ్రాయాలి అనిపించి ఈ సోది మొదలుపెట్టాను. మా ఇంట్లో ఏమో కృష్ణా జిల్లా మాండలిక భాష మాట్లాడతాము.బయటికి వెళ్తే స్నేహితులతో తెలంగాణా మాండలిక భాష మాట్లాడాల్సి వచ్చేది.ఇక పాఠశాల, కళాశాల విషయానికి వస్తే అక్కడి స్నేహితులు నానారకాల ప్రదేశాలు, జిల్లాల నుంచి వచ్చిన వాళ్ళు ఉన్నారు. మరి ఇంత మంది విభిన్న వ్యక్తుల మధ్య, వారి వారి వైవిధ్యభరితమయిన అద్వితీయ మాండలీకాల మధ్య పెరగటం మూలాన , వాటిలో ఉన్న భేదాలను కొంచెం దగ్గర నుంచి పరిశీలించే అవకాశం కలిగింది. అలాంటి అవకాశం రావటం కూడ ఒక అదృష్టమేనేమో. సరే ఇక ఈ సుత్తి ఉపోద్ఘాతం ఆపి, అసలు కథలోకి దిగరా మొగుడా అంటారా ? సరేలెండి అయితే - ఇదిగో ఇక నా పరిశీలనని చదివి మీకు నచ్చిందో లేదో చెప్పండి.

మొదటగా నా రంగారెడ్డి జిల్లా స్నేహితుడు రాజ్యం రాజేష్ యాదవ్ మాట్లాడే విధానం చూస్తే ఇలా ఉండేది. ఇప్పుడు వార్త లో మేనేజరుగా పనిచేస్తున్నాడు లెండి. వాడు యమా మాటకారి, జనాలని తెగ నవ్విస్తూ ఉండేవాడు. ఇక వాడి మాటల విషయానికి వస్తే, ఉచ్చారణ ఈ క్రింది విధంగా ఉండేది. ఉదాహరణకి "శుద్ధి" ని "షుద్ధి" అని పలికేవాడు.అలాగే మరి కొన్ని మాటలు

**ఆ దిశలో - ఆ దిక్కుల్లల్ల**
**అభివృద్ధి - అభివృద్ధి**



మాగంటి వంశీ మోహన్ www.maganti.org contact@maganti.org

PDF created with pdfFactory trial version www.pdffactory.com

అప్పటి నుంచి - అప్పట్ సుంది

అప్పుడు - గప్పుడు

అటువంటి - అసుమంటి

అపి - గపి

భయపడకుండా - భయపడకుంట

భూములు - బూములు

చారు - సారు

చెక్క - శెక్క

చెప్పటం లేదు - చెప్పుడు లేదు

చెరుకు - శెరుకు

చెరువు - షెరువు

చేసి - జేషి

చేస్తున్న - చేస్తన్న

చేయించుకోవాలి - చెయ్ పిచ్కోవాలె

చిడతల భజన - చింతలబజన

చీర - షీర

చూడు - సూడు

చుట్టు కర్రలు - సుట్టు గుంజలు

దారం - పోగు

దగ్గర - తాన

దీపం - దీపెం

ఎగతాళి చేయు - బనాయించు



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఎండా కాలం - యెండ కాలం

ఎనిమిది మంది - ఎన్మిది మంది

గొర్రెలు - గొర్లు

గుడి లోపల్ - గుల్లోపల

గుడి వద్ద - గుడికాడ

గుండ్రంగా - గోల్ గా

హాల్ - ఆల్

హుషారు - ఉషార్

ఇచ్చు - ఇయ్

ఇంతంత - గింతంత

ఇప్పుడు - గిప్పుడు

ఇటువంటి - ఇసుమంటి

ఇవి - గవి

కాచి - కాషి

కడుపులో - కడ్పుల

కలవండి - కలుండ్రి

ఖర్చు - కర్సు

కోళ్ళు - కోల్లు

కొనుగోలుదారులు - గిరాకులు

లగ్నం - లగ్గం

లెండి - లెవ్వుండ్రి

మా వద్ద - మా తాన



PDF created with pdfFactory trial version www.pdffactory.com

మధ్యలో - మజ్జెలో

మహారాజు - మారాజు

మర్నాడు - మల్లరోజు

మర్నాడు - తెల్లార్రోజు

మిగతా వాళ్ళకి - మిగతావాన్లకు

మొక్క జొన్న - మక్క

మొక్కించు - మొక్కిపియ్యి

ముందర - ముందల

నా వద్ద - నాతాన

నడవండి - నడుండ్రి

నడిపించు - చలాయించు

నడువు - నడువ్

నేసినోడు - నేషినోడు

నీళ్ళు - తీలు

నిప్పు - ఇంగలం

నిశ్చితార్థం - పూలు పండ్లు

ఊర్కోబెట్టు - ఊకుండబెట్టు

పాకులాడు - ఉర్కులాడు

పద్ధెనిమిది - పజ్జెనిమిది

పారిపోవటం - ఉడాయించు

పెళ్ళి పత్రిక - లగ్గ పత్రిక

పెళ్ళికొడుకు - పెండ్లిపిలగాడు



PDF created with pdfFactory trial version www.pdffactory.com

పెళ్ళికూతురు - పెండ్లిపిల్ల

పేరు నమోదు చేయు - పేరు రాయిపించు

పెట్టండి - పెట్టుండ్రి

ఫలహారం - పలారం

పిలవకు - పిల్వకు

పిలవండి - పిల్వుండి

పిల్లవాడికి - పిల్లగానికి

పోకండి - పోకుండ్రి

ప్రత్యేకించి - ప్రత్తేకించి

పులుసు - పుల్సు

రాసి ఇవ్వాలి - రాసియ్యాలె

రాగులు - తయిదెలు

రండి - రాండ్రి

రెండు - రొండు

రెండు వందలు తీసావు - రెండు వందల్ తీస్ నవ్

సాహిత్యం - సాయిత్తం

సంబంధం - సమ్మందం

శివాలయం - షివాలయం

స్తంభాలు - గుంజలు

శుక్రవారం - షుక్రవారం

తాళ్ళు - తాల్లు

తరగతిలో - క్లాస్ రూం లోపట



PDF created with pdfFactory trial version www.pdffactory.com

తీసుకపోవటం - దీస్కపోతర్

తీసుకు వచ్చి - తోల్కొచ్చి

తీసుకునిపోవు - ఎత్కపోవు

తెలివిగల వారు - ఉషార్ ఉన్నోల్లు

తెండి - తేండ్రి

తినటం లేదు - తినుడు లేదు

తొంభై - టొంబై

తోటి అల్లుడు - షడ్డకుడు

ఉద్యోగం - ఉజ్జోగం

ఉండదు - ఉండది

ఉస్మానియాలో - ఉస్మాన్యల

ఉయ్యాలలు - తొట్టెలు

వాళ్ళని - వాల్లని

వడ్లు - వొడ్లు

వాళ్ళకు దెబ్బలు అవీ తాకితే - వాలకు దెబ్బల్ గిట్ల తాక్తె

వరిబువ్వ - వొరిబువ్వ

వస్తావు - వస్తవు

వస్తుంది - అత్తది

వీళ్ళకి - వీల్లకి

వీటిని - ఇవిట్ని

వెళ్ళగొట్టి - ఎల్లగొట్టి

వెనక - యెనక



PDF created with pdfFactory trial version www.pdffactory.com

వెంకటేశ్వర్లు - వెంకటేస్సర్లు
వేషం - ఏషం
వేషం - యేషం
వెయ్యి - ఎయ్యి
వివరంగా - ఇవరంగా
యాభై - యాబై

ఇలా చెప్పుకుంటూ ఉంటే ఎన్నో ఎన్నెన్నో. మిగిలిన స్నేహితుల గురించి వారి మాండలీకాల గురించి వేరే భాగంలో..ఇప్పటికి సశేషం...

**Keywords: telugu mAnDalikAlu, mAnDalIkam, vividha jillA bhAshalu, jillAla bhAsha, rangA reddi jillA bhAsha**



PDF created with pdfFactory trial version www.pdffactory.com